
# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





| తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | బుధవారం | 04.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం |
|---|---|---|---|---|---|



# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | బుధవారం | 04.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం


## నేర నియంత్రణ చట్టాలు దేశానికి బలమైన ముందడుగు

- బ్రిటీష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
- భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
- నూతన మూడు చట్టాలను జాతికి అంకితం
- చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ వెల్లడి



2 లో

# హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మారుస్తాం

- హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా
- ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు
- నిధులు తెస్తరా? గుజరాత్‌కు వలసపోతారా?
- కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం
- నిద్రలు చేయడం మాని నిధులు తీసుకురండి
- ఒక్క రూపాయి కూడా కిషన్‌రెడ్డి తీసుకురాలేదు
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలి
- కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి
- పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- ప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ దే
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ



హైదరాబాద్, ప్రజాభూమి

హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించా మన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను మిగతా 2లో

## రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం

- భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం
- 'బిల్డ్ నౌ' యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
- నిబంధనలు సరళతరం చేయాలన్నదే మా లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




## భారత్,చైనాల మధ్య సంబంధాలు కొంత మెరుగయ్యాయి

- సరిహద్దుల్లో కలసి నడుస్తున్న ఇరు దేశాలు
- లోక్‌సభలో వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్



న్యూఢిల్లీ, ప్రజాభూమి

గతంలో కొంత మందగించినప్పటికీ, భారత్- చైనా సంబంధాలు ఇటీవల కొంత మెరుగయ్యాయని విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. చైనా చర్యల కారణంగా 2020లో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు మిగతా 2లో



2 లో


## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

- ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఈమెయిల్
- అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు

## మహారాష్ట్ర తదుపరి సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్!

- డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్
- 5న ప్రమాణస్వీకారం

2 లో




## ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!

- కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ప్రజాభూమి

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యస్థాయి తీవ్రంగా పెరుగుతుండటంతో ఇక్కడకు రావాలంటేనే విసుగు కలుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తనకు ఢిల్లీలో నివసించడం ఏమాత్రం ఇష్టం ఉండదన్నారు. కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుండటంతో తనకు ఢిల్లీకి రావాలనిపించడం లేదన్నారు. ఢిల్లీలో కాలుష్యం బాగా ఉందన్నారు.తాను ఢిల్లీకి వచ్చే ప్రతిసారీ కాలుష్యం భయంతో వెళ్లాలా? వద్దా? అని ఆలోచిస్తుంటానన్నారు. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గమన్నారు. మన దేశం ప్రస్తుతం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి మిగతా 2లో...



## విధ్వంసం సృష్టించిన 'ఫంగల్' తుఫాన్

- తమిళనాడులో సంభవించిన విపత్తు, భారీ నష్టం
- పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని ఆరా
- రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని హామీ

విల్లుపురం, ప్రజాభూమి

'ఫంగల్' తుఫాను తమిళనాడులో భారీ విధ్వంసం సృష్టించింది. భారీ వర్షాలు, తుఫాను కారణంగా 2లో..



# నేర నియంత్రణ చట్టాలు దేశానికి బలమైన ముందడుగు

చండీఘడ్,ప్రజాభూమి

రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది‘ అని పేర్కొన్నారు. ‘చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

# మహారాష్ట్ర తదుపరి సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్!

ముంబై, ప్రజాభూమి

మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే ఖాయంగా తెలిసింది. ప్రస్తుతం ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే .. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. డిసెంబర్ 5న ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని సదరు వర్గాలు స్పష్టం చేశాయి. అయితే, కేబినెట్ కూర్పు ఇంకా పూర్తి కాని కారణంగా.. ఆ రోజు సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి. సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌ల ప్రమాణ స్వీకారం ఉంటుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. అయితే, ఇందుకు షిండే వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నట్లు కనిపిస్తోంది.

# భారత్,చైనాల మధ్య సంబంధాలు కొంత మెరుగయ్యాయి

మొదటిపేజీ తరువాయి

భంగం వాటిల్లిందని, అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. సరిహద్దులో శాంతి, స్థిరత్వం లేకుండా ఇరు దేశాల సంబంధాలు సాధారణంగా ఉండలేవని మన ప్రభుత్వం స్పష్టంగా పేర్కొందన్నారు. వీటికి సంబంధించి భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉందన్న ఆయన.. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆమోదయోగ్య పరిష్కారం కోసం చైనాతో చర్చలు జరిపేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు.లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు చైనాను కట్టడి చేశాయని చెప్పారు. అయితే, నిరంతర దౌత్య చర్చల ఫలితంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఇటీవల కొంత మెరుగుదల కనిపించిందని లోక్‌సభలో వివరించారు. ‘ఏప్రిల్-మే 2020లో తూర్పు లద్దాఖ్‌లోని అనేక ప్రాంతాల్లో చైనా భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం తీవ్ర ఘర్షణకు దారితీసింది. గల్వాన్ లోయలో ఘర్షణల అనంతరం సరిహద్దు గస్తీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు వేగంగా, సమర్థవంతంగా స్పందించి చైనాను కట్టడి చేశాయి. ఇలా తమ సామర్థ్యాలతో ఓ వైపు దీటుగా ప్రతిస్పందిస్తూనే, ఉద్రిక్తతలు తగ్గించడం కోసం పొరుగు దేశంతో దౌత్యపరమైన చర్చలకు ప్రయత్నాలు చేశాం‘ అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

న్యూఢిల్లీ,ప్రజాభూమి

గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు కాల్స్ చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్‌లో పడేస్తుంటారు. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్ ను పేల్చివేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్టుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్స్‌తో రంగంలోకి దిగారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఇతర బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. కానీ అక్కడ అనుమానస్పద వస్తువులు ఏమీ కూడా కనపించలేదని అధికారులు వెల్లడించారు. తాజ్‌మహల్‌కు వచ్చిన బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేస్తున్నామని ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెయిల్ వచ్చిన వెంటనే ఆగ్రా పోలీసులకు, ఇతర ఉన్నతాధికారులకు సమాచారం అందించామని ఉత్తరప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ దీప్తి వాత్స పేర్కొన్నారు.

# ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!

మొదటిపేజీ తరువాయి

చేసుకుంటోందన్నారు. లక్షల కోట్ల విలువైన దిగుమతుల నేపథ్యంలో ఈ ప్రభావం మన ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, జీవావరణంపై పడుతోందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించుకోవచ్చని వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మారుస్తాం



మొదటిపేజీ తరువాయి



నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనుకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు, ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం తెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాధ్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ట్యాంక్ బండ్ నీరు పాలమాదిరిగా మారుస్తామని హామీలిచ్చి, పదేళ్లు అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ ఎస్ , బీజేపీలపై చర్చించేందుకు తాను సిద్దమని, మీ పాలసీ డాక్యుమెంట్ ను తెలంగాణ సమాజానికి చూపించండంటూ సీఎం సవాల్ విసిరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తాము కట్టుబడి, వేల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తామని, అఖిల పక్ష సమావేశం సైతం నిర్వహిస్తామన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ లు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అంటూ సీఎం పిలుపునిచ్చారు. రాజధాని గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. దాంతో పాటు హైదరాబాదు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చి పర్యాటకంగా, అందంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని తమ ప్రభుత ముందుకుపోతందన్నారు. ఇది ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల పైగా ప్రవహిస్తున్న మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి పునరుజ్జీవం తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది. గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలిపి పునరుజ్జీవం తీసుకువస్తామన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విద్య ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించలేమన్న భయంతో కుట్రపూరితంగా బిఆర్ఎస్ తన సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. హైదరాబాద్ నగరం మీద ప్రేమ, పేదవాళ్లపై అభిమానం ఉంటే సహకరించాల్సింది పోయి కుట్రలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనదారులకు సజావుగా ప్రయాణించేందుకు అండర్ పాస్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మాణం చేసి రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 400 మురికివాడల్లో నివాసం ఉంటున్న మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చడానికి మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని చెప్పారు. ఢిల్లీ లాంటి ముప్పు హైదరాబాదు నగరానికి రావొద్దన్న ముందు చూపుతో కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. హైదరాబాదు నగరం రాష్ట్రానికే తలమానికం కాదని దేశం గర్వించే విధంగా అభివృద్ధి చేయబోతున్న నగరంగా మారబోతున్నదని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా మార్చాలన్న సంకల్పంతో పస రేవంత్ రెడ్డితో సహా మంత్రిమండలి సభ్యులందరం చర్చించి హైదరాబాదుకు కావలసిన అన్ని హంగులను తీసుకురావడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని వెల్లడించారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసిన టిఆర్ఎస్ పాలకులు హైదరాబాద్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధికి రంగులు వేసుకుని పదేళ్లు కాలం వెళ్లదీశారని ఆరోపించారు. పదేళ్లు పాలించి పది పైసలు కూడా నగరం కోసం ఖర్చు చేయని బిఆర్ఎస్ పాలకులకు విమర్శలు చేసే అర్హత లేదన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నగరవాసులకు ఇప్పుడు అందుతున్న గోదావరి, కృష్ణ, మంజీరా నీటి పథకాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన ఫలితమేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అనంతరం ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విమర్శలను గుప్పిస్తున్న ప్రతిపక్షం పై మండిపడ్డారు. మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోవడం కాదు. అక్కడే గుడిసె వేసుకుని చిరస్థాయిగా జీవించి చూపించాలని అన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోయి తర్వాత నుంచి ప్యాలెస్ లో ఉండడం సరికాదన్నారు. కాగా ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా పలు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో రూ.5827 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ఆయన ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధి, 7 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను ఆయన అందించారు. అంతే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేషన్‌తో కూడిన కొత్త ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్‌వేర్‌ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ విధానం ఫిబ్రవరి 2025 నుంచి అమల్లోకి రానుంది.

# రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం

హైదరాబాద్, ప్రజాభూమి :

భవనాలు, లే అవుట్ల అనుమతులకు ’బిల్డ్ నౌ’ పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ’బిల్డ్ నౌ’ పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటీనీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూటీనీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివర్ణించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూటీనీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ ఫేస్ ఇదని మంత్రి వివరించారు.

ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఏఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..’అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వైర్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్క్వైర్ ఫీట్ ఆఫీస్ స్పేస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# విధ్వంసం సృష్టించిన ‘ఫంగల్’ తుఫాన్

మొదటిపేజీ తరువాయి

వరదలు రాష్ట్రంలో భారీ నష్టం కలిగించాయి. ఈ బీభత్సంలో చాలా మంది మరణించారు. రాష్ట్రంలో సంభవించిన విపత్తు, అక్కడి పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌తో ప్రధాని మోదీ మాట్లాడారని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వరదల పరిస్థితిపై సమాచారం అందుకున్నారని ప్రభుత్వానికి సంబంధించిన అధికారిక వర్గాలు తెలిపాయి. స్టాలిన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.తమిళనాడులోని ఉత్తర ప్రాంతంలోని విల్లుపురం జిల్లాలో సోమవారం భారీ నుంచి అతిభారీ వర్షాల కారణంగా అపూర్వమైన వరదలు సంభవించాయి. వంతెనలు, రోడ్లు నీటమునిగడంతో పలు గ్రామాలు, నివాస కాలనీలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల ఎకరాల్లో వేసిన పంటలు కూడా నీట మునిగాయి. ఇదిలా ఉండగా, తిరువణ్ణామలైలో డిసెంబర్ 1 రాత్రి కురిసిన వర్షాల సమయంలో బురద జారడం, కొండపై నుండి పడిన రాయి కారణంగా ఐదు మృతి చెందారు. అంతకుముందు సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ, ఫెంగల్ తుఫాను రాష్ట్రంలో భారీ విధ్వంసం సృష్టించిందని అన్నారు. 2,000 కోట్ల మధ్యంతర సాయాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రధాని మోదీని కోరారు. దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు, జీవనోపాధిని తాత్కాలిక పునరుద్ధరణకు పరిపాలన ద్వారా ఈ మొత్తాన్ని ఉపయోగిస్తామని ఆయన చెప్పారు.ఫెంగల్ తుఫాను గత నెల నవంబర్ 23న అల్పపీడనంగా ఏర్పడి దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులోని 14 జిల్లాల్లో భారీ విధ్వంసం సృష్టించింది. తొలుత తిరువారూరు, తంజావూరు, మైలాడుతురై, నాగపట్నం జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని ప్రధాని మోదీకి రాసిన లేఖలో సీఎం స్టాలిన్ తెలిపారు.దీంతో పాటు రాజధాని చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపురం తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆ తర్వాత డిసెంబర్ 1న ఈ ప్రాంతాల్లో తుపాను తాకడంతో కడలూరు, కళ్లకురిచ్చి, విల్లుపురం, తిరువణ్ణామలైలో రోడ్లు, విద్యుత్ లైన్లకు భారీ నష్టం వాటిల్లింది. గంటకు 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో పలుచోట్ల నేలకొరిగాయి. దీంతో పాటు అంతర్భాగంలోని ధర్మపురి, రాణిపేట, కృష్ణగిరి, వేలూరు, తిరుపత్తూరు జిల్లాల్లో కూడా భారీ వర్షాలు, వరదల వల్ల భారీ నష్టం వాటిల్లింది. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా దాదాపు 69 లక్షల కుటుంబాలు, 1.5 కోట్ల మంది ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. సిఎం స్టాలిన్ ప్రకారం, తిరువణ్ణామలై, విల్లుపురం, కళ్లకురిచి జిల్లాల్లో ఒక్క రోజులో మొత్తం సీజన్ సగటు (50 సెం.మీ కంటే ఎక్కువ) కు సమానమైన వర్షపాతం నమోదైంది. దీని కారణంగా ఇక్కడ వరదలు వంటి పరిస్థితి ఏర్పడింది. మౌలిక సదుపాయాలు, పంటలకు భారీ నష్టం జరిగింది. ఈ జిల్లాల్లో సహాయ, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు సీనియర్ మంత్రులు, అధికారులను నియమించగా, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) 9 బృందాలు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్‌ఎఫ్) 9 బృందాలను మోహరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నష్టాలను ప్రాథమికంగా అంచనా వేసినప్పుడు దాదాపు రూ.2,475 కోట్లు అవసరమని తేలిందని సీఎం చెప్పారు.

## వేములవాడ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన

# ప్రజాపాలన విజయోత్సవల్లో పాల్గొన ప్రభుత్వ విప్

ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవల్లో పాల్గొని ఇటీవల నూతనంగా రుద్రంగి కోనరావుపేట మండలాలకు మంజూరు అయిన అంబులెన్స్లను జెండా ఊపి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజు రాష్ట్రంలో ప్రజా పాలనకు నాంది పలికింది ప్రజా ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన నేటికి సంవత్సరం పూర్తి చేసుకుంది. ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నాం. ఇప్పటికే వరంగల్లో మహిళల పండగ, మహబూబ్నగర్లో రైతుల పండుగ నిర్వహించాం. రేపు పెద్దపల్లిలో యువత కోసం పండగ నిర్వహించ బోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు వేములవాడ సిరిసిల్ల మున్సిపాలిటీలో పండగ వాతా వరణం ర్యాలీ చేపట్టడం జరిగింది. మున్సిపాలిటీలో పనిచేసే సిబ్బందికి హెల్త్ మెగా హెల్త్ క్యాంపు ఏరియా ఆసుపత్రిలో నిర్వహించి అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరిగింది. రుద్రంగి కోన రావు పేట మండలాలకు మంజూరు అయిన బులెన్స్లను నేడు ప్రారంభించడం జరిగింది. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంబులెన్స్లను ప్రారంభించడం జరిగింది. గత నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో 1000 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రేవంత్ రెడ్డి నాయ కత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళల ముందుకు వెళ్తున్నాం. 76 కోట్ల ద్వారా రాజన్న భక్తులు ఎంతగానో ఎదురుచూసే ఆలయ విస్తరణకు భూమి పూజ నిర్వహించం. 47 కోట్లతో రోడ్డు వెడల్పు, తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణానికి ఆరు కోట్లు నిర్వాసితులకు ఇచ్చి పనులు ప్రారంభించడం జరుగుతుంది. 3 కోట్లతోగుడి చెరువు మూలవాగులలో మురికి నీరు కలవకుండా నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. మల్కాపేట ప్యాకేజ్ 9, మర్రిపల్లి రిజర్వాయర్ కలికోట సూరమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రజా ప్రభుత్వం లో రైతన్నలకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేశాం. ఇప్పటికే రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత ప్రయాణం కల్పించాం. ఆరోగ్యశ్రీ పరిమితి పదిలక్షల వరకు పెంపు, 200 యూనిట్లకు ఉచిత కరెంటు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగింది. వైద్య చికిత్స అందించడానికి ఎల్ఓసి లను కూడా మంజూరు చేయడం జరుగుతుంది. ఇప్పటికే 50 కోట్లు తో యారన్ డిపో మంజూరు, ఏరియా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ సేవలు ప్రారంభించబోతున్నాం. మన ప్రాంతంలో ప్రజా అవసరాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీర్చే బాధ్యత తీసుకున్న. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే జిల్లా ప్రజలు కోరు



కున్నది మంజూరు రూపంలో 90 పూర్తి చేసాం.. త్వరలోనే వాటిని ప్రారంభించుకోబోతున్న ము. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేలా మేడిపల్లి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేయించడం జరిగింది. నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు మన ప్రాంతంలో అనేక సబ్ స్టేషన్ను మంజూరు చేయించడం జరిగింది. నియోజకవర్గంలో ఏ రంగాన్ని విస్మరించకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నాం. నియోజకవర్గంలో ఎక్కడ ఏ పని ఉన్న ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మంత్ర దృష్టికి తీసుకెళ్లి వాటిని నెరవేర్చడం జరుగు తుంది. మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది రేపు పెద్దపల్లిలో మరో తొమ్మిది వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగు తుంది. ఉమ్మడి రాష్ట్రంలో డీఎస్సీ నిర్వహిస్తే మళ్లీ మొన్న ప్రజా ప్రభుత్వంలో 12 వేల పై చిలుకు ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాం. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళల ముందుకు పోతున్నాం..

## అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ రూరల్

నూతనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నాగరాజు నియామకమైన సందర్భంగా మంగళవారం వేములవాడ రూరల్ మండల నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు ఆయనను సన్మానించారు. నాయి బ్రాహ్మణ సోదరునికి డైరెక్టర్గా ఆకాశం ఇచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్దపెల్లి నరసయ్య, ప్రధాన కార్య దర్శి కళ్యాణం లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కోత్వాల్ నరసింహులు, తిరుపతి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుతో షెడ్డు నిర్మాణం

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ రూరల్



వేములవాడ రూరల్ గ్రామం ఫాజుల్ నగర్లో నిరుపయోగంగా ఉన్న తాటి చెట్టుతో షెడ్డు నిర్మించారు. 6 గుంజలతో 15 ఫీట్ల ఎత్తులో ఈ షెడ్డు నిర్మాణం జరిగింది. గౌడ కులస్థులు ఎండ వాన నుంచి రక్షణగా ఈ షెడ్డు ఏర్పాటు చేసుకున్నారు. తాటి చెట్టు గుంజలతో ఏర్పాటు చేసిన ఈ షెడ్డు చూపరులను కనువిందు చేస్తోంది.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద జరిగిన సమావేశంలో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ఈ నెల 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ నందు జరుగు తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సును 33 జిల్లాలలోని కళాకారులు కళాకారునిలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ ఉద్యమ కళాకారుల పాత్ర మరువలేనిది మన ఆటపాటలతో తెలంగాణ ప్రాంత ప్రజలను చైతన్య పరిచిన కళాకారులను గత ప్రభుత్వం విస్మరించడం జరిగింది అన్నారు కళాకారులు లేకుండా జరిగిన సభే లేదు అని గుర్తు చేశారు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కళాకారులని సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పిస్తామని అలాగే ఉద్యమ సారదులుగా గుర్తించి పెన్షన్ సౌకర్యం హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నాము ఈ సమావేశంలో ఉత్తర



తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి శంకరయ్య చందుర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజం కళాకారులు వెదురు రవి మిద్దె వినీత్ గుమ్మడి రాజేశం గౌడ్ బిల్లా వెంకట్ నరసయ్య కనపర్తి హన్మాండ్లు చిలుముల రమేష్ చారి నాయిని సత్తిరెడ్డి మొగులోజి లక్ష్మీరాజ్యం ఆడెపు చందు మర్రి శిరిడి మల్లేశం బొడ్డు నారాయణ అన్నారపు హరీస్ వివిధ మండలాల కళాకారులు పాల్గొన్నారు

## రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

### - పాకాల మహిపాల్ రెడ్డి భారత రాష్ట్ర సమితి బెజ్జంకి మండలం

(ప్రజాభూమి బెజ్జంకి)

బెజ్జంకి మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ నివాసం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాకాల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతు రుణమాఫీ 4355 మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని, మిగతా వారికి కాలేదని, సన్నాలకు బోనస్ పేరిట రైతు భరోసా కి ఎగనామం పెడుతున్నారని, రైతు డిక్లరేషన్ పేరిట అనేక మోసపూరిత వాగ్దానాలు చేసారని, రైతుల నడ్డివిరుస్తున్న రేవంత్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. ఇతనాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని, అధికారంలో



ఉన్న మీరు ఫ్యాక్టరీ రద్దు చేయటంలో తాత్సరం ఎందుకు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని, రైతుల పక్షాన పోరాడే ఏకైకపార్టీ బీఆర్ఎస్ ,రైతులకు తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ హన్మండ్ల లక్ష్మారెడ్డి, బిగుల్ల దుర్గ సుదర్శన్, బెజ్జంకి కిష్టయ్య, మహేందర్, బిగుల్ల మోహన్, కల్లెపల్లి శ్రీనివాస్, ర్యాగటి రవి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టలపై సర్కారు చిన్నచూపు

### - బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబు




(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)

బిఆర్ఎస్వీ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బెజ్జంకి మండలంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ లను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి, సమస్యల నిలయంగా మారిన సంక్షేమ హాస్టల్ లను పట్టించుకోకపోవడం వలన నేడు బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురుకులాల బాట నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఉన్నత అధికారులకు చేరవేసి భవిష్యత్తులో ప్రభుత్వం స్పందించని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వెంటనే సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు బిగుళ్ళ దుర్గ సుదర్శన్, సది గౌడ్, రాష్ట్ర నాయకులు హరీష్ వర్మ అప్పని, తూర్పాటి భూపతి రాజ్, చింతల కౌశిక్, కాట్రేవుల అజయ్, యండి ఇమ్రాన్, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపు..

### - నేటికి ఏడాది



ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టి నేటితో సరిగ్గా ఏడాది గడిచింది. తన ప్రత్యర్థి BRSకు చెందిన చల్మెడ లక్ష్మీనరసింహారావుపై 14,581 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అయితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆయన 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోవడంతో చివరి క్షణంలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి 5,286 ఓట్ల తేడాతో, 2018 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.

## చిన్నపాటి వర్షానికే రోడ్లపై నిలిచిన వర్షపు నీరు



ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ పట్టణంలో సోమవారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. దీంతో మంగళవారం పట్టణంలోని వాహనదారులు, ప్రయాణికులు, రాజన్న భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి ప్రధాన కారణం.. సరైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు లేకపోవడంతో రోడ్లపైకి వర్షపు నీరు నిలిచిపోతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాల మొక్కులు సమర్పించిన భక్తజనం



ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. అమ్మవారికి ఇష్టమైన బోనాల నైవేద్యాలు సమర్పించుకొని సేవలో తరించారు. సోమవారం రాజన్న దర్శించుకుని మంగళవారం అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.

## భీమేశ్వర ఆలయాన్ని సందర్శించిన ఆలయ ఈవో వినోద్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన శ్రీభీమేశ్వర ఆలయాన్ని మంగళవారం రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత ఇన్చార్జ్ అధికారికి పలు సూచనలు సలహాలు అందజేశారు. భక్తులకు పూజల వివరాలు సమాచారంతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాలను సైతం ఈవో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేయాలి

### - అఖిల పక్షం డిమాండ్



(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)

బెజ్జంకి మండల కేంద్రంలో అఖిలపక్ష సమావేశంలో సమావేశంలో మండలంలోని సీపీఎం, సీపీఐ, బిఆర్ఎస్, బిజెపి, బిఎస్పీ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ లో రద్దు చేసిన విధంగా మండలంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేయాలని, మండల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామ సభలు నిర్వహించకుండా దొడ్డిదారిన అనుమతులు తీసుకొని పనులు ప్రారంభించటమే కాకుండా ఫ్యాక్టరీ వల్ల విడుదల అయ్యే వ్యర్థాలు కారణంగా భవిష్యత్తులో అనేక అనర్థాలు కలుగుతాయని వెంటనే దీన్ని రద్దు చేయాలని అన్ని పార్టీల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ప్రజలను చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, గ్రామాల పర్యటన అనంతరం ఉద్యమ కార్యాచరణ రూపొందించి, ప్రజలను కలుపుకొని ఫ్యాక్టరీ రద్దయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, బిజెపి మండల అధ్యక్షులు కొలిపాక రాజు, బిఎస్పి మండల అధ్యక్షులు సావనపెల్లి రాజు, సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ సిపిఐ నాయకులు సంగెం మధు, సిపిఎం నాయకులు బొమ్మిడి సాయి కృష్ణ, బోనగిరి లింగం, బిజెపి నాయకులు తూముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్

**- మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్




గాంధీజీ సిద్ధాంతాలను ఆసాంతం నమ్మడమే కాకుండా వాటిని ఆచరించి అనుసరించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబూ రాజేంద్రసాద్ అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం బాబూ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళు లర్పిస్తూ పత్రికా ప్రకటన జారీ చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీతో కలిసి నడిచిన ఏకైక వ్యక్తి రాజేంద్రప్రసాద్ అని ఆయన పేర్కొన్నారు. అటు స్వాతంత్ర్య పోరాటానికి, ఇటు ఆధునిక భారత నిర్మాణానికి వారధిగా నిలిచారని ఆయన కీర్తించారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్ గాంధేయవాదే కాకుండా గొప్ప మానవతావాది కూడా ఆయన అభివర్ణించారు. అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన బాబూ రాజేంద్ర ప్రసాద్ రెండు పర్యాయాలు రాష్ట్రపతిగా ఎన్నికవడం అత్యంత అరుదైన విషయమని ఆయన పేర్కొన్నారు. రాజేంద్ర ప్రసాద్ గొప్ప మేధావి అని, ఆయన మేథస్సు, ఆదర్శవంతమైన జీవితం ఎందరినో ప్రభావితులను చేశాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు.ఆ మహనీయుని నిరాడంబరత,నిబద్ధత మ్యాంక్ ఆదర్శం కావాలని ఆయన అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అందించిన సహకారం ప్రశంసనీయమైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వాగేశ్వరి కళాశాలలో ఈ ఈ
## ఈ విద్యార్థులచే వోల్టీపై "2కె 24"సింపోసియం




ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లోని వాగేశ్వరి యంత్ర కళాశాలలో గల ఈ ఈ ఈ విభాగానికి చెందిన విద్యార్థులు పవర్ క్లబ్ ఆధ్వర్యంలో "వోల్టిపై 2కె 24 " అనే పేరుతో రెండు రోజుల నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోసియం ను ఈ నెల 4,5, తేదీలలో నిర్వహిస్తున్నారు కావున వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళాశాల ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా టెక్నికల్ ఈవెంట్స్, నాన్ టెక్నికల్ ఈవెంట్స్,కల్చరల్ యాక్టివిటీస్,వంటి వివిధ రకాల డ్యాన్స్ ప్రోగ్రాం తో పాటు ఫ్లాష్ యాబ్ కూడా నిర్వహిస్తారని ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు..

### ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా
## గ్రామ పంచాయతీకి నిధులు "నిల్"

**- ముస్తాబాద్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్**

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్




రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి సంవత్సరం గడుస్తున్న కనీసం గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వని ప్రభుత్వం అని, 6 అబద్ధాలు 66 మోసాలు చేసిన ప్రభుత్వం అని , 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని తర్వాతనే ప్రజా పాలన విజయోత్సవాలు పండగలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని అదేవిధంగా పెన్షన్లు అమౌంట్లు పెంచుతామని గతంలో చెప్పిన మాట నిలబెట్టుకున్న తర్వాతనే ప్రజా పాలన విజయోత్సవ పండగ జరపాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి శుభాకాంక్షలల వెల్లువ



(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)

మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గా డా. కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపొంది సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.జనరంజక పాలన అందిస్తూ,ప్రజల అభిమానాన్ని చురగొన్న ఎమ్మెల్యే డా కవ్వంపల్లి సత్యనారాయణ మరిన్ని పదవులు అధిరోహించాలని కాంక్షించారు.ఎమ్మెల్యే ని కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఒగ్గు దామోదర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్ గౌడ్, బైర సంతోష్, మండల నాయకులు కలరు.

# బీఆర్ఎస్ గురుకుల బాటలో తీవ్ర ఉద్రిక్తత

**- ఏనుగుల రాకేష్‌రెడ్డి సహా 50మంది అరెస్టు**

హైదరాబాద్,ప్రజాభూమి



బీఆర్ఎస్ చేపట్టిన గురుకుల బాట కార్యక్రమం వరంగల్‌లో ఉద్రిక్తతకు దారి తీసింది. హాస్టళ్లలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి, ఆయన అనుచరులు దాదాపు 50 మంది హనుమకొండ జిల్లా పరిధి మడికొండలోని గురుకులానికి వెళ్లారు. హాస్టల్ లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదంటూ స్థానిక పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మడికొండ సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నం చేశారు. దీంతో గులాబీ పార్టీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, ఇరువర్గాల మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం నడించింది. అప్పటికే పోలీసులు బలగాలు అక్కడ మోహరించడం, బీఆర్ఎస్ నేతలకు, వారికి మధ్య తోపులాట జరగడంతో కొద్దిసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పరిస్థితి చేయి దాటే అవకాశం ఉంటడంతో రాకేష్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 50 మంది కార్యకర్తలను మడికొండ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. దాదాపు గంట పాటు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడగా.. అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వం, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాలు బాగయ్యేంత వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంబడిస్తూనే ఉంటామని.. బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. మడికొండ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరకొర వసతులతో నిర్వహిస్తున్న గురుకులాల్లోని సమస్యలను తెలుసుకునేందుకు 'గురుకుల బాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వివరించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన తమను పోలీసులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తామేమీ సంఘ విద్రోహ శక్తులం కాదన్నారు. అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విద్యార్థులకు సహాయం చేయడానికే వచ్చామని, అంతే తప్ప రాజకీయాలు చేయడానికి రాలేదని రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కూడా పాఠశాలల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఎన్నడూ ఇంత నిర్బంధం చూడలేదన్నారు.దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా గడిచిన పది నెలల కాలంలోనే మొత్తంగా 49 మంది విద్యార్థులు మరణించారని.. రాకేష్ రెడ్డి ఆరోపించారు. సుమారు 1500 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారన్నారు. గురుకుల పాఠశాల పిల్లలు హాస్టల్‌లో కంటే హాస్పిటల్‌లోనే ఎక్కువగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో అంతా బాగానే ఉంటే బీఆర్ఎస్ నేతలను అడ్డుకోవడం ఎందుకని ప్రశ్నించారు. అసలు లోపలికి అనుమతి ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక ఉపాధ్యాయులను అడ్డు పెట్టుకొని రాజకీయాలు చేస్తోందని, పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులను గేటు దగ్గర కాపలాకు పెడుతోందని విమర్శించారు. సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వం ఇలాంటి నిర్బంధాలకు పాల్పడడం దుర్మార్గమని విమర్శించారు. ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా గురుకులాల్లో సమస్యలు పరిష్కరించేంత వరకు తమ పోరాటం ఆగదని రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు

## గంజాయి, గుట్కా దందా పై పోలీసుల ఉక్కుపాదం

- బేగంపేటలో పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు
- మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు
- బెజ్జంకి ఎస్సై క్రిష్ణరెడ్డి

(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)



నిషేధిత మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని బెజ్జంకి ఎస్సై క్రిష్ణ రెడ్డి అన్నారు. మంగళ వారం ఆయన బేగంపేట గ్రామంలో పోలీసు జగిలాలతో గంజాయి,గుట్కా,ఇతర మత్తు పదార్థాల ఆచూకీ కోసం గ్రామంలోని కిరాణా షాపులు,పాన్ షాప్, అనుమానాస్పద ప్రాంతాల్లో బెజ్జంకి పోలీసులు తనిఖీలు చేపట్టారు.మత్తు పదార్థాలు ఇతర ప్రభుత్వం నిషేదించిన వాటిని అమ్మిన,కొనుగోలు,తీసుకున్న చట్టరీత్యా నేరం అని, అలాంటి వారి వివరాలు చెప్తే గోప్యంగా ఉంచుతామని, చట్టానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**- సనాతన ధర్మాన్ని బోదించిన తొగుట పీఠాదిపతి**

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల శ్రీ సీతారామాంజనేయ సహిత గంగాభవాని శంకర దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉరుమడ్ల కిరణ్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక సత్య నారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గురుమదనానంద సరస్వతి తొగుట పీఠా ధిశ్వరులు మాధవనంద సరస్వతి స్వామి వారు హాజరై భక్తులను, వ్రతం చేసుకునే జంటలను ఆశీర్వదించారు. పాపాలు చేయవద్దని, తల్లిదండ్రులను బాగా చూసు కోవాలని.. గౌరవించాలని సూచించారు. నిత్యం దైవాన్ని



ఆరాధించాలని, దైవమే భక్తులకు కావలసింది అందజేస్తారని వివరిస్తూ సనాతన ధర్మ విశిష్టతను తెలిపారు. అనంతరం ఫల,పుష్ప,తీర్థ, ప్రసాదాలుఅందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న దంపతులకు బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి దంపతులు నూతన వస్త్రాలను బహుకరించారు. సనాతన ధర్మాన్ని పాటించాలని,సమాజం భాగుండాలని కోరుతూ పూజలు ఎక్కువగా చేయాలని భక్తులను కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, భక్తులు,సేవా సమితి ప్రతినిధులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాటంలో శ్రీకాంత్‌చారి సేవలు ఎనలేనివి : హరీశ్‌రావు



హైదరాబాద్, నవంబర్ 3 ప్రజాభూమి

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాళులర్పించారు. అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాటయోధుడు శ్రీకాంతాచారి అని చెప్పారు. కేసీఆర్ అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మ బలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు. జోహార్ శ్రీకాంతాచారి అంటూ ట్వీట్ చేశారు. కెసిఆర్ గారి అరెస్టును, ఉద్యమ కారులపై ప్రభుత్వ అణిచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగానివాళి. 2009, నవంబర్ 29న ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఆమరణ దీక్షకు పూనుకున్నారు. కరీంనగర్ నుంచి సిద్దిపేట దీక్షస్థలికి వెళ్తుండగాపోలీసులు అరెస్టుచేశారు. దీంతో తెలంగాణ అంతటా ఆందోళనలు, ఉద్యమాలు, నినాదాలతో రాష్ట్రం అట్టుడికిపోయింది. తెలంగాణ ఉద్యమకారులపై ప్రభుత్వం అణచివేతలు ప్రారంభించింది. ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు, అరెస్టులు చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతా చారి.. కేసీఆర్ అరెస్టు నిరసనగా హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. అగ్నికి ఆహుతి అవుతూనే జై తెలంగాణ అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినాదాలు చేశారు. 80 శాతానికిపైగా కాలిపోయిన ఆయనను పోలీసులు, ఉద్యమకారులు సమీపంలోని దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం యశోదకు తీసుకెళ్లారు. రెండు రోజుల తర్వాత ఉస్మానియా దవాఖాను తరలించారు. అక్కడి నుంచి అపోలో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ డిసెంబర్ 3న శ్రీకాంతా చారి అమరుడయ్యారు.

## ఆటో, ద్విచక్రవాహం ఢీకొనీ భార్యా, భర్తలిద్దరికీ తీవ్ర గాయాలు

ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ



వేములవాడ పట్టణంలో ఆటో, ద్విచక్రవాహం ఢీకొనీ రోడ్డు ప్రమాదం .భార్యా, భర్తలిద్దరికీ తీవ్ర గాయాలు.. స్తానిక ఏరియా ఆసుపత్రికి తరలింపు వేములవాడ పట్టణంలోని కరీంనగర్ ప్రధాన రహదారిలోని సురభి టైలర్ సమీపంలో ఆటో బైకు ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది.అయితే ప్రమాదంలో బైక్ పై ఉన్నటువంటి భార్యాభర్తలు ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే వారిని చికిత్స నిమిత్తం స్థానికులు ఆంబులెన్స్ లో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు

## ప్రజలను మోసం చేసి అధికంగా డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు,రిమాండ్‌కి తరలింపు



ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

వేములవాడ మండలం నెమలి గుండుపల్లి గ్రామానికి చెందిన చంద్రగిరి రాహుల్ అను వ్యక్తి కొన్ని నెలల క్రితం బహ్రెయిన్ దేశం వెళ్లి వచ్చి ఇక్కడ జల్సాలకు అలవాటు పడి ముస్తాబాద్, పోతుగల్ కి చెందిన సుమారు 10 మంది దగ్గర మరియు వేములవాడకి చెందిన సుమారు 10 మంది దగ్గర బహ్రెయిన్ దేశం పంపిస్తానని చెప్పి, ఇండ్లపై షాపులపై,బ్యాంకులలో అధిక మొత్తంలో లోన్లు ఇప్పిస్తానని చెప్పి వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి వారిని మోసం చేశాడని ముస్తాబాద్, పోతుగల్ కు చెందిన బాధితులు పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఆదివారం రోజు నిందితుడైన చంద్రగిరి రాహుల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపామని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.

## తుప్రాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**- బైక్‌ను ఢీకొట్టిన ట్యాంకర్..**



మెదక్, (ప్రజాభూమి)

బైక్‌ను టిప్పర్ ఢీకొట్టడంతో బైకర్ తీవ్రంగా గాయపడ్డారు. దశరథ్ అనే వ్యక్తి బైక్‌పై మున్సిపల్ ఆఫీస్ వైపు వెళ్తున్నారు. అతని వెనకాలే ఓ టిప్పర్ వస్తున్నది. నర్సాపూర్ చౌరస్తా వద్ద టిప్పర్ ఎడమవైపు టర్న్ తీసు కుంటున్నది. అయితే అదేసమయంలో స్ట్రెయిట్‌గా వెళ్తున్న బైక్‌ను గమనించకుండా టిప్పర్ డ్రైవర్ ఎడమవైపు మళ్లారు. దీంతో ద్విచక్ర వాహనంపైనుంచి లారీ వెళ్లిపోయింది. ఈ క్రమంలో బైక్ ట్యాంకర్ పేలడంతో మంటలు చెలరేగాయి. అప్పటికే గాయపడిన దశరథ్‌కు మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలు ఆర్పివేసి.. అతడిని దవాఖానకు తరలించారు. ఇదంతా సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. ఈ యాక్సిడెంట్ ఎప్పుడు జరిగిందో తెలియనప్పటకీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.

# పంచాయతీరాజ్ చట్ట సవరణపై ప్రభుత్వం కసరత్తు

- రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం
- కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం
- త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా



హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్ధతిన పంచాయతీలు బీసీలకు రిజర్వే చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది. అందుకు తగ్గట్టుగా వచ్చే శాసనసభ సమావేశాల్లో పంచాయతీ రాజ్ బిల్లులో సవరణలు చేయనున్నారు. కేవలం బీసీ రిజర్వేషన్ల కోసమే కాకుండా మరి కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని పంచాయతీ రాజ శాఖ అధికారులు చెబుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ హాయంలో అంటే 2018లో పంచాయతీ రాజ్ బిల్లు తీసుకువచ్చింది. అందులో పదేళ్ల కోమారు అంటే రెండు టర్మ్‌ల తర్వాతే రిజర్వేషన్ల మార్పుపై నిర్ణయం తీసుకునేలా చట్టంలో పేర్కొంది. అంతకు మునుపు ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్లు మార్పు ఉండేది. కాని కేసీఆర్ హాయంలో దాన్ని పదేళ్లకు చేసింది. ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ సర్కార్ దీన్ని ఐదేళ్లకు కుదించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు బిల్లులో మార్పులు తెచ్చేందుకు పంచాయతీ రాజ్ శాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లను సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్లకు ఉంది. అయితే సర్పంచ్‌లు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు కట్టబెట్టడంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సర్పంచ్‌లు దీన్ని వ్యతిరేకించారు. ప్రజా ప్రతినిధులు ఈ అధికారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు రేవంత్ సర్కార్ సానుకూలంగా స్పందించింది. వచ్చే బిల్లులో ఈ మేరకు కలెక్టర్ అధికారాలకు కోత పడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కట్టబెట్టింది. దీంతో పంచాయతీలో సర్పంచ్ ఏ పని చేయాలన్నా ఉప సర్పంచి సంతకం పెడితేనే నిధులు విడుదల అయ్యే పరిస్థితి. దీంతో చాలా పంచాయతీల్లో సర్పంచ్ ఓ పార్టీ వ్యక్తి అయితే, ఉప సర్పంచ్ మరో పార్టీ వ్యక్తి ఎన్నికవడం జరిగింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఆ పంచాయతీ అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా సర్పంచ్ అవినీతికి పాల్పడకుండా ఉంటారన్న ఉద్దేశాన్ని వెలిబుచ్చింది. అయితే దీనిపై సర్పంచ్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. సర్పంచ్‌తో సమానంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇస్తే తమ పదవికి విలువ ఏంటని పార్టీ వేదికలపైన ప్రశ్నించిన సందర్భాలున్నాయి. వచ్చే బిల్లులో ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసే దిశగా పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులున్నాయి. ఉప సర్పంచ్‌కు బదులు పంచాయతీ కార్యదర్శికి ఆ అధికారం ఇచ్చే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీకి అనర్హులు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో కార్పోరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు ఇలాంటి నిబంధన లేదు. అదే రీతిలో కార్పోరేషన్లలో కార్పోరేటర్లకు, మేయర్ ఎన్నికకు ఈ నిబంధన లేదు. కేవలం పంచాయతీ రాజ్ చట్టంలోనే పేర్కొనడంపై విమర్శలు వచ్చాయి. దీన్ని మార్చాలన్న డిమాండ్ ఉంది. ఈ దఫా అసెంబ్లీసమావేశాల్లో ఈ దిశగా మార్పు ఉండే అవకాశం ఉంది. సర్పంచ్‌లకు ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయరాదన్న నిబంధన తొలగించి పోటీకి వెసులుబాటు కల్పించవచ్చు.ప్రతీ మండలంలో జనాభాను బట్టి ఎంపీటీసీ స్థానాలు ఉంటాయి. ప్రతీ ఐదు వేలమందికి ఓ ఎంపీటీసీ ఉండే అవకాశం ఉంది. అయితే మారిన జనాభా నిష్పత్తిని బట్టి ఎంపీటీసీల సంఖ్య పెరగలేదు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మండలాలు ఉన్నాయి. ఐదు కన్నా తక్కువ మంది ఎంపీటీసీలున్న మండలాలు ఉన్నాయి. అత్యధికంగా ముత్యంపేట (22 ఎంపీటీసీలు), పెద్దపల్లి (21 ఎంపీటీసీలు) నాగర్ కర్నూల్ (20 ఎంపీటీసీలు), భద్రాచలం (20 ఎంపీటీసీలు) ఉన్నారు. అతి తక్కువగా నాగంగాపురం (4 ఎంపీటీసీలు) వంగర (4 ఎంపీటీసీలు), పస్రి (5 ఎంపీటీసీలు), తాడేపల్లి (5 ఎంపీటీసీలు),అదిలాబాద్ (5 ఎంపీటీసీలు) పాద్మానగర్ (5 ఎంపీటీసీలు) ఉన్నారు. అయితే ప్రతీ మండలానికి కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండేలా పంచాయత్ రాజ్ చట్టంలో మార్పులు తీసుకురానున్నారు.

## డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15840క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు..


- 960క్వింటాళ్ల సన్న వడ్లు సేకరణ..
- సమావేశంలో ముదిమాణిక్యం సెంటర్ ఇన్చార్జ్ చీల లక్ష్మారెడ్డి వెల్లడి..

చిగురుమామిడి ప్రతినిధి:



రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముదిమాణిక్యం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15840క్వింటాళ్ల వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు డీసీఎంఎస్ సెంటర్ ఇన్చార్జి చీల లక్ష్మారెడ్డి తెలిపారు.మంగళవారం వారు కొనుగోలు సెంటర్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొనుగోలు సెంటర్ విజయవంతంగా నడిచేందుకు సహకరించిన రైతులకు, హమాలీలకు, అధికారులకు లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకురావడంతో,ధాన్యం తూకంలో ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేయడం జరిగిందన్నారు.960క్వింటల్లా సన్న వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసినట్లు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గ్రామంలోని దాదాపు 3వందల మంది రైతుల వద్ద నుండి వరి ధాన్యాన్ని సేకరించామని, దాదాపు 2వందల మంది రైతులకు ధాన్యం విక్రయించిన డబ్బులను రైతుల అకౌంట్లో ప్రభుత్వం వేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు విక్రయించిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని,గతంలో రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే నానా ఇబ్బందులు పడేవారు అని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ఈ సమావేశంలో సెంటర్ సిబ్బంది కోనేటి రాజు,స్వాతి,ఉన్నారు.


## సమావేశాల తీరుపై హెచ్చరించిన స్పీకర్



హైదరాబాద్, ప్రజాభూమి

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై ఆరు రోజులవుతున్నా.. ఎలాంటి చర్చలూ జరగడం లేదు. ఉభయసభల్లో నిత్యం వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఎలాంటి చర్చలూ జరగకుండానే ఉభయ సభలు వాయిదాలు పడుతూ వస్తున్నాయి. అయితే, మంగళవారం మాత్రం సభా కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయి. విపక్ష ఎంపీలు ఆందోళన చేస్తున్నప్పటికీ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సభ్యులకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక హెచ్చరికలు చేశారు. వాయిదాల కారణంగా సభా కార్యకలాపాలకు మరింత అంతరాయం కలిగితే.. వారాంతాల్లోనూ సభను సమావేశపర్చాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాగా, పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లోనూ ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనకు తెరపడింది. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న తరుణంలో లోక్‌సభలో, రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ జరిపేందుకు ప్రభుత్వం, ప్రతిపక్షాలు సోమవారం ఓ అంగీకారానికి వచ్చాయి. డిసెంబర్ 13, 14 తేదీల్లో దిగువ సభలో, డిసెంబర్ 16, 17 తేదీల్లో ఎగువ సభలో రాజ్యాంగంపై చర్చ ఉంటుంది.

## అయోధ్యలో జరుగుతున్న పెండింగ్ పనులు



లక్నో, ప్రజాభూమి

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో గల రామ మందిరం సముదాయంలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న సూర్య మందిరం, గణేష్ మందిరం, శివ మందిరం, దుర్గా మందిరం, అన్నపూర్ణ మందిర్, హనుమాన్ మందిర్‌ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మేరకు నిర్మాణాలకు సంబంధించిన చిత్రాలను ఆలయ ట్రస్ట్ తాజాగా విడుదల చేసింది. కాగా, ఆలయ నిర్మాణాన్ని 2025 జూన్‌కు పూర్తి చేయాలని ముందుగా నిర్ణయించారు. కానీ, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు సెప్టెంబర్ 2025 వరకు పూర్తి కానున్నట్లు కన్‌స్ట్రక్షన్ కమిటీ చైర్మెన్ న్రుపేంద్ర మిశ్రా ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. వర్కర్ల కొరత, బండల పని పూర్తి కాని నేపథ్యంలో.. ఆలయ శిఖర నిర్మాణంలో ఆలస్యం అవుతున్నట్లు చెప్పారు. సుమారు 200 మంది కార్మికులు షార్టేజ్ ఉన్నట్లు ఆయన తెలిపారు. కాగా, ఈ ఏడాది జనవరి 22న రామాలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగిన ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని జరుపుకోవాలని ట్రస్ట్ నిర్ణయించింది. అయితే, పౌష్ శుక్ల ద్వాదశి కారణంగా జనవరి 22న కాకుండా 11న ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది.

## విద్య వ్యవస్థ నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి, గురుకుల బాట కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ ఆవాల హరిబాబుగురుకుల బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మానకొండూర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది. బిఆర్ఎస్వి గురుకుల బాట ఇంఛార్జి ఆవాల హరిబాబు మాట్లాడుతూ నాణ్యత లోపాలను, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొవడం జరిగింది.విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పట్ల నిర్లక్ష్యం చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నం.అదేవిధంగా మైనార్టీ గురుకుల పాఠశాలలో సందర్శనకు వెళ్లిన సందర్భంలో ప్రిన్సిపల్ అనుమతి ఇవ్వకపోవడాన్ని ఖండిస్తున్నాం. వెంటనే విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన భోజనం అందించడంతోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని డిమాండ్ చేస్తున్నా విద్యార్థుల తరఫున బిఆర్ఎస్వి పోరాటం చేస్తుందని తెలియజేస్తున్నాం. ఉపాధ్యాయులు సైతం ప్రస్తుత ప్రభుత్వాన్ని పైన నిరసన వ్యక్తం చేయడం జరిగింది అని తెలియజేస్తూ డైట్ చార్జీలు పేపర్లో మాత్రమే పరిమితం తప్ప ఆచరణలకు నోచుకోకపోవడం బాధాకరంరానున్న రోజుల్లో బిఆర్ఎస్వి తరఫున బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు పోరాటం చేస్తామని తెలిపారు



## కాంగ్రెస్ ది ప్రజా సర్కార్

- ఎమ్మెల్యే వివేక్

చెన్నూర్, ప్రజాభూమి



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేపడుతుందని చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ రోజు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి సాయత్రం హాజరై మాట్లాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూడు లక్షల కోట్లు అప్పు చేసిందని చెప్పరని వాస్తవానికి ఏడు లక్షల కోట్ల అప్పుచెసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసిందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉందని అన్నారు.రెండు లక్షలకు పైగా ఉన్న రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. చెన్నూరు పట్టణంలో పదికోట్ల తో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు రేవెల్లి మహేష్, పోగుల సతీష్ పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు నమోదు

హైదరాబాద్, డిసెంబర్ 3 ప్రజాభూమి



మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబా యించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శిం చారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందు కు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## ఏబిసిడి వర్గీకరణ జరగకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం...

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు



ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:

ఏబిసిడి వర్గీకరణ జరగకుంటే ఉద్యమాన్ని మరింత వృద్ధుతం చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి దొబ్బల బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా జేరిపోతుల రమేష్ ను, ఉపాధ్యక్షులుగా బోయిని సంతోష్ తోపాటు పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కాత మల్లయ్య,మండల ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్,బోయిని లక్ష్మణ్,జేరిపోతుల వెంకటస్వామి,కట్ల సుధాకర్,సదానందం,సురేష్, కుమార్,పోచయ్య, బాలయ్య, రాజయ్య,సంపత్, కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నేను ఆరోగ్యంగానే ఉన్నా

- ఏక్‌నాథ్ షిండే



ముంబై, డిసెంబర్ 3ప్రజాభూమి

తాను ఆరోగ్యంగానే ఉన్నానని, కేవలం వైద్య పరీక్షల కోసమే ఇవాళ ఆస్పత్రికి వెళ్లానని మహారాష్ట్ర కేర్ టేకర్ సీఎం ఏక్‌నాథ్ షిండే వెల్లడించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులవుతున్నా కొత్త సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతున్న వేళ ఆయన ఆస్పత్రిలో చేరడం పలు అనుమానాలకు తావిచ్చింది. సీఎం పదవిని బీజేపీకి వదులుకోవడం ఇష్టం లేకనే షిండే డ్రామాలు ఆడుతున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఆయన ఆస్పత్రి నుంచి బయటకు రాగానే తాను ఆరోగ్యంగానే ఉన్నానంటూ ప్రకటన చేశారు. కేవలం వైద్య పరీక్షల కోసమే ఆస్పత్రిలో చేరానని చెప్పారు. కాగా మహారాష్ట్ర సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతోంది. కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకే ఈసారి సీఎం పదవి దక్కుతుందని, సీఎంగా ఫడ్నవీస్ పేరును బీజేపీ ఖాయం చేసిందని వార్తలు వినిపిస్తున్నా.. ఈ వార్తలపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, సీఎం పదవిపై బీజేపీ హైకమాండ్ తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని ఇటీవల ఏక్‌నాథ్ షిండే ప్రకటించడంతో ఫడ్నవీస్‌కు సీఎం పదవి పక్కా అనేది తేలిపోయింది. దీనిపై బుధవారం అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. బుధవారం మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై సీఎంను ఎన్నుకోనుంది. ఈ సమావేశానికి గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బీజేపీ కేంద్ర పరిశీలకులుగా హాజరుకానున్నారు.

# శ్రీకాంతాచారి త్యాగం గొప్పది

- ఘన నివాళులు అర్పించిన నేతలు



ప్రజాభూమి ప్రతినిధి, సిర్పూర్ కాగజ్ నగర్

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆయనకు ఘనంగా నివాళులర్పించింది. మంగళవారం సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గపరిధిలో శ్రీకాంత చారి చిత్ర పటానికి పూల మాలలు వేసి బిఆర్ఎస్ నేతలు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నేతలు శ్రీకాంత్ చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు. శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని, కేసీఆర్ అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు. శ్రీకాంత చారికి నివాళులు అర్పించిన వారిలోలెండు గురే శ్యామ్ రావు, మోయిన్ టీ ఆర్ ఎస్, రాజ్కుమార్ నక్కమనోహర్, నరేందర్, బాబర్, హనుమంతు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌చారి అమరత్వం ఎంతో గొప్పది : కేటీఆర్



హైదరాబాద్,ప్రజాభూమి

శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు. 'శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది. ఆయన ప్రాణ త్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ గారి అరెస్ట్ ను చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యాడు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు జోహార్లు అర్పిస్తున్నాను. జోహార్ శ్రీకాంతాచారి! జై తెలంగాణ.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# పుష్ప-2 టిక్కెట్ ధరల పెంపు

- ధరల పెంపుపై నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశం




హైదరాబాద్,ప్రజాభూమి

టాలీవుడ్ సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా టికెట్ ధరలు పెంపుపై హైకోర్టులో విచారణ జరిగింది. బెనిఫిట్ షో లకు భారీగా టికెట్ ధరలు పెంచారని, సామాన్యులు మూవీ చూసే పరిస్థితి లేదని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పూర్తి వివరాలు రెండు వారాల్లో సమర్పించాలని మైత్రి మూవీస్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్కూల్ డేస్ లో రిలీజ్ రోజే సినిమా చూసిన సందర్భాలు ఉన్నాయన్న న్యాయమూర్తి..ఇప్పట్లో కుటుంబం మొత్తం సినిమా వీక్షించాలంటే 8 వేలు రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.పుష్ప 2 బెనిఫిట్ షో ద్వారా వచ్చే నగదు ఎక్కడికి మళ్లిస్తున్నారని పిటిషనర్ ప్రశ్నించారు.

అయితే, పూర్తి నివేదిక పరిశీలించి ఆదేశాలు ఇస్తామని హైకోర్టు తెలిపింది. జీవోలను సైతం పరిశీలిస్తామని పేర్కొంది. రాత్రి 10 గంటలకు షో వేస్తే మధ్యరాత్రి 1 అవుతుందని పిల్లలకు నిద్ర అవసరమని హైకోర్టు అభిప్రాయపడింది.కాగా, పుష్ప-2 సినిమా టిక్కెట్ రేట్లను పెంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతించిన సంగతి తెలిసిందే. ప్రీమియర్ షో టిక్కెట్ ధరపై రూ. 800 వరకు పెంచింది. డిసెంబర్ 5 నుంచి 8వ తేదీ వరకు రూ. 200, ఆ తర్వాత కూడా టికెట్ ధరలు పెంచుకోవడానికి అవకాశం ఇచ్చింది. అయితే, ఈ సినిమా టిక్కెట్ రేట్లను భారీగా పెంచడంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.పుష్ప-2 సినిమాలో అల్లు అర్జున్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడిగా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాకు సుకుమార్ దర్శకుడుగా ఉన్నారు. డిసెంబర్ 5 న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.

# ఆదిలాబాద్‌లో వెంటాడుతున్న పులి భయం

- భయాందోళనలకు గురవుతున్న ప్రజలు

ఆదిలాబాద్,ప్రజాభూమి



ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పులి సంచరిస్తుందని కొంతమంది పాత వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో గ్రామీణ ప్రజలు సోమవారం భయాందోళనకు గురయ్యారు. పత్తి తీసేందుకు వెళ్లిన మహిళలు భయంతో ఇంటిబాట పట్టారు. కొంతమంది పులి సంచారం నిజమా? అబద్దమా అని ఆయా గ్రామాల వారికి ఫోన్‌లు చేసి తమ సందేహాన్ని నివృత్తి చేసుకున్నారు. దీంతో పాటు మండలంలోని యాపల్‌గూడ పంచాయతీ పరిధిలోని రాములగూడలో ఓ మహిళ పులి అడుగు జాడలను చూసినట్లు చెప్పడంతో స్థానికంగా కలకలం రేపింది. సమాచారమందుకున్న అటవీ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని అడుగులను పరిశీలించారు. ఆ తర్వాత తంతోలి, అంకోలి, కొత్తూరు, చింతగూడ గ్రామాల్లో బెబ్బులి సంచరిస్తుందంటూ కొంతమంది సామాజిక మాధ్యమం వేదికగా వదంతులను సృష్టించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయం భయంగా బిక్కుబిక్కుమంటూ పొలాల నుంచి ఇంటికి చేరుకున్నారు. వాంకిడి మండల కేంద్రానికి సమీపంలోని పత్తి చేనులో పులి కనిపించింది అనే వార్త కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఇటన్‌కర్ తుకారాం అనే వ్యక్తికి పత్తి చేనులో సోమవారం ఉదయం 7గంటల సమయంలో బెబ్బులి కనిపించింది. పాలేరు మారుతి పురుగుమందు పిచికారీ చేస్తుండగా కనిపించడంతో అతడు వెంటనే గ్రామానికి వచ్చి గ్రామస్థులు, అటవీ అధికారులకు ఈ సమాచారం తెలియజేశారు. అనంతరం ఆ స్థలాన్ని సందర్శించి పరిశీలించగా పాదముద్రలు స్పష్టంగా కనిపించక పోవడంతో పులి కాకపోయి ఉండవచ్చని ఫారెస్ట్ ఉపరేంజి అధికారిణి ఝాన్సీలక్ష్మి, బీట్ అధికారి శ్రీనివాస్‌లు వెల్లడించారు. ఇదిలా ఉండగా తాను చూసింది పులేనని మారుతి స్పష్టం చేస్తుండటం వల్ల వాంకిడితో పాటు పరిసర గ్రామాల్లోని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే పత్తిని ఏరేందుకు వెళ్లిన వారు ఇంటి బాటపట్టారు. ఆదివారం ఉదయం ఇదే ప్రాంతానికి సమీపంలోని కాలువలో దుప్పి ప్రమాదవశాత్తు పడిపోగా అధికారులు దానిని బయటకు తీసి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. దుప్పిని వేటాడుతూ వచ్చిన బెబ్బులి అది కాలువలో పడిపోవడంతో సమీప చేనులో ఉండవచ్చని స్థానికులతో పాటు ఫారెస్ట్ శాఖ సిబ్బంది భావిస్తున్నారు. పాదముద్రలు చూపిస్తామని స్థానికులు చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. కాగా మండల కేంద్రంలో పంచాయతీ అధికారులు పులి సంచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దండోరా వేయించారు.

## సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను రాయితీ లేదు

- లోక్‌సభలో మంత్రి పంకజ్ చౌదరి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ప్రజాభూమి



సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను రాయితీ కల్పించే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పష్టం చేసింది. ఆదాయపు పన్ను చట్టంలో సవరణలు కోరుతూ అనేక ప్రతిపాదనలు, బడ్జెట్ కసరత్తులో భాగంగా ప్రతి సంవత్సరం స్వీకరిస్తారు. అయితే ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో సీనియర్ సిటిజన్లకు సంబంధించిన మినాహాయింపుల వంటి ప్రతిపాదనలేవి పరిశీలనలో లేవని ఇటీవల పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధుల సంక్షేమ సంఘాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుండి సీనియర్ సిటిజన్ల కోసం ఆదాయపు పన్ను సవరణను కోరుతున్నాయా, అలాగే సీనియర్ సిటిజన్లకు వార్షిక ఆదాయం రూ.7.5 లక్షల వరకు పన్ను రాయితీ కల్పించా లని, రూ.10 లక్షల వార్షిక ఆదాయం వరకు 5 శాతం ఆదాయపు పన్ను విధించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తుం దా, సీనియర్ సిటిజన్ల జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం పెట్టుబడిపై పన్ను మినహాయింపు ఈ ఆర్థిక సంవ త్సరం నుండి రూ. 1.5 లక్షల నుండి రూ. 3 లక్షలకు సవరించబడుతుందా అని సభ్యులు అడిగిని ప్రశ్నలేవి ప్రతిపాదనల్లో లేవని స్పష్టం చేశారు. రేంద్ర మోడీ 3.0 ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ కోసం దేశం ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో సీనియర్ సిటిజన్లకు విషయంలో స్పష్టత వచ్చిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. సాధారణంగా ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. జూలైలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం జూలైలో ఆవిష్కరించిన కేంద్ర బడ్జెట్‌లో అనేక పన్ను మార్పులను ప్రకటించింది. కొత్త పన్ను విధానంలో జీతం పొందే ఉద్యోగులకు ఆర్థిక సంవత్సరంలో రూ. 17,500 వరకు పొదుపు ఉండేలా బడ్జెట్‌లో పన్ను రేటు నిర్మాణంలో కొన్ని మార్పులు చేశారు. ఉద్యోగులకు లభించే స్టాండర్డ్ డిడక్షన్‌ను 50 శాతం పెంచి రూ. 75,000కి పెంచారు. పెన్షనర్లకు కుటుంబ పెన్షన్‌పై తగ్గింపును రూ. 15,000 నుండి రూ. 25,000కి పెంచారు. సుమారు నాలుగు కోట్ల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చేందుకు గత బడ్జెట్ చర్యలు తీసుకున్నారు. అలాంటి చర్యలేవి ఈ బడ్జెట్‌లో ఉండే అవకాశం లేదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఢిల్లీలోని ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

- తీవ్ర ఆందోళన చెందిన స్థానికులు

న్యూఢిల్లీ,ప్రజాభూమి



దేశ రాజధాని ఢిల్లీలోని ఓ ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని కరవాల్ నగర్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీ నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు. అగ్నిప్రమాదం జరిగిందన్న సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజన్‌ల సాయంతో మంటలు ఆర్పుతున్నామని, మంటలు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## బలహీనపడినా వెనక్కి తగ్గని తుపాను..

అమరావతి, ప్రజాభూమి



గత వారం రోజులుగా దడ పెట్టిస్తున్న ఫెంగల్ తుపాను ఎట్టకేలకు శాంతించింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి వద్ద తీరం దాటింది. అయినా దీని ప్రభావం 6 గంటలకు పైగా భీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. ప్రస్తుతం ఇది పుదుచ్చేరి సమీపంలోని కడలూరుకు 30 కిలోమీటర్లు, విల్లుపురానికి 40 కిలోమీటర్లు, చెన్నైకి 120 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. సోమవారం రాత్రికి మరింత బలహీనపడి వాయుగుండంగా మారనుంది. ఆ తర్వాత అల్పపీడనంగా మారి నిర్వీర్యం అవుతుందని వాతావరణ శాఖ వివరించింది. ఫెంగల్ తుపాను ప్రభావంతో ఏపీలో పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. చిత్తూరు, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు కురిశాయి. కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. గడచిన 24 గంటల్లో తిరుపతి జిల్లా పుత్తూరులో అత్యధికంగా 18.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అదే జిల్లాలోని రాచలపాలెంలో 15.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఇక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోనలో 10 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంలో తిరుపతి జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఇక్కడ గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. సత్యవేడు, గూడూరు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తిరుపతిలో మామిడి కాలువ, పాముల కాలువ, కార్వేటి కాలువ, ఈదులకాలువ, సున్నపు కాలువలతో సహా 21 కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వర్షం ప్రభావంతో 116 ఆర్టీసీ సర్వీసులు, గ్రామీణ ప్రాంతాలకు 21 ఆర్టీసీ సర్వీసులు నిలుపుదల చేశారు. మరోవైపు చెన్నైలో ఇంకా తీవ్రంగా వర్షాలు పడుతూనే ఉన్నాయి. దీంతో నెల్లూరు, తిరుపతి, చిత్తూరు ప్రాంతాల నుంచి చెన్నైకి వెళ్లే పలు బస్సులను రద్దు చేశారు. ఇక సోమవారం కూడా రాష్ట్రంలో పలు చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. కృష్ణా జిల్లాలో ఆదివారం కూడా వర్షాలు కురిశాయి. 19,500 ఎకరాల్లో వరి నీటపాలైంది. కోతలు పూర్తయిన చోట్ల ధాన్యాన్ని రోడ్లపై రాశులు పోయగా.. అదీ తడిసిపోయింది. పలు జిల్లాల్లో కంది, మిరప వంటి పంటలు పూత దశలో ఉండటంతో గాలులకు రాలిపోయింది. అకాల వర్షాల వల్ల పంటలు తెగుళ్ల బారిన పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. విజయనగరంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కోతకు వచ్చిన వరి, రాగి, మొక్కజొన్న పంటలు వానలకు దెబ్బ తిన్నాయి. శ్రీకాకుళంలో చెదురుమదురు జల్లులు పడ్డాయి. తిరుమలలోని రెండో ఘాట్ రోడ్‌లో కొండ చరియలు విరిగిపడ్డాయి. సకాలంలో టీటీడీ సిబ్బంది స్పందించి వాటిని తొలగించింది. ఘాట్ రోడ్లపై దట్టమైన పొగమంచు కమ్మడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వర్షానికి తోడు చలి తీవ్రత పెరగడంతో జనాలు నానాపాట్లు పడుతున్నారు.

# ప్రజా పాలన కాదు.. పోలీస్ రాజ్యం

- బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్

హైదరాబాద్, ప్రజాభూమి



సీఎం రేవంత్ ఏడాది కాలంలో ప్రజలు చూసింది ప్రజా పాలన కాదు.. పోలీసు రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. 317 జీవోను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో నెరవేరుస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 317 జీవోపై వేసి కేబినెట్ సబ్ కమిటీ ఆరు నెలల తర్వాత ఇచ్చిన నివేదిక కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని అన్నారు. స్థానికత అంశాన్ని సబ్ కమిటీ పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు. ఈ నివేదికపై ఉద్యోగ సంఘాలు కూడా నిరసనలు తెలుపుతున్నాయని అన్నారు. ఖాళీలను బట్టే ఉద్యోగుల బదిలీలు ఉంటాయని సబ్ కమిటీ నివేదికలో పేర్కొనడం హాస్యాస్పదమని దేవీ ప్రసాద్ అన్నారు. 317 జీవో బాధితులు సీఎంవో చుట్టూ తిరుగుతున్నా ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని విమర్శించారు. వెంటనే లోపాలను సరిదిద్ది 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన మహేందర్ రెడ్డి ఇచ్చిన ప్రకటన ఉద్యోగ నియామకాల పై బీఆర్ఎస్ చేస్తున్న వాదనను బలపరుస్తోందని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లే తప్ప రేవంత్ రెడ్డి కొత్తగా చేసిందేమి లేదని అన్నారు. ఉద్యోగుల డిమాండ్లను రేవంత్ ప్రభుత్వం ఏ ఒక్కటి నెరవేర్చలేదని దేవీప్రసాద్ విమర్శించారు. కనీసం రిటైర్ మెంట్ అయిన ఉద్యోగులకు వాళ్ళకు దక్కాల్సిన బెనిఫిట్స్ కూడా ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు. మూడు వేల కోట్లకు పైగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. డీఏలు, పీఆర్సీలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని విమర్శించారు. హెల్త్ కార్డుల ప్రస్తావనే లేదని.. చాలామంది ఉద్యోగులకు మొదటి తారీఖుకు జీతాలు రావడం లేదని చెప్పారు. ప్రభుత్వాన్ని ఎవరు బద్నామ్ చేయడం లేదని.. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ప్రజలే రోడ్ల పైకి వస్తున్నారని తెలిపారు. మీరిచ్చిన హామీలను నెరవేర్చినా మేము ఆందోళన చేస్తే ప్రజలే మమ్మల్ని తప్పుబడుతారన్నారు. ప్రధాన ప్రతిపక్షం గా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిలదీస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై సంబురాలు చేస్తున్నారని.. రేవంత్ రెడ్డి ఏడాది తీసుకొచ్చింది ప్రజా పాలన కాదని.. పోలీసుల రాజ్యమని విమర్శించారు. నక్సలైట్లు ఉండాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎన్‌కౌంటర్లు చేయిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఎన్ని నిర్బంధాలు పెట్టినా తాము నిద్రపోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.



# ఆర్సీబీ కెప్టెన్సీ పగ్గాలను తిరిగి అందుకోనున్న విరాట్ కోహ్లి

ఐపీఎల్ మెగా వేలం ముగిసింది. జెడ్డా వేదికగా జరిగిన ఆక్షన్‌లో మొత్తంగా 182 మంది ఆటగాళ్ల కోసం 10 ఫ్రాంఛైజీలు రూ.639.15 కోట్లు ఖర్చుపెట్టాయి. గత 17 సీజన్లుగా ప్రతిసారి ఫేవరేట్‌గా బరిలోకి దిగి కప్‌ను అందుకోలేక రిక్తహస్తాలతో వెనుదిరుగుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈసారి వేలంలో సంయమనంతో వ్యవహరించింది. తొలిసారి స్టార్ ప్లేయర్ల కోసం పోటీపడకుండా పటిష్టమైన తుదిజట్టు నిర్మాణం కోసం ఆర్సీబీ తీవ్రంగా శ్రమించింది. గతంలో స్టార్లను నమ్ముకుని టైటిల్‌ను అందుకోలేకపోయిన బెంగళూరు మేనేజ్మెంట్ తమ ప్రణాళికలను మార్చుకుంది. దూకుడుగా వ్యవహరించకుండా మెగా వేలంలో ఏకంగా రూ.75 లక్షలను మిగిల్చుకుంది. రెండు ఆర్‌టీఎమ్‌లను ఉపయోగించనే లేదు. మహ్మద్ సిరాజ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, విల్ జాక్స్‌లను ఆర్‌టీఎమ్‌తో ఆర్సీబీ సొంతం చేసుకోలేదనే పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. అయితే వేలంలో ఆర్సీబీ వ్యవహరించిన తీరును టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కొనియాడాడు. అలాగే ఆర్సీబీ కెప్టెన్సీ పగ్గాలను విరాట్ కోహ్లి తిరిగి అందుకుంటాడని అభిప్రాయపడ్డాడు. "వేలంలో ఆర్సీబీ అద్భుతంగా వ్యవహరించింది. బ్యాలెన్స్‌గా ఉంటూ సంయమనంతో ఎదురుచూశారు. ఎన్నో ఫ్రాంచైజీలు భారీ మొత్తంతో వేలంలోకి వచ్చాయి. వాళ్లు వేలంలో దూకుడుగా ముందుకు వెళ్లారు. కానీ ఆర్సీబీ వద్ద ఎంతో డబ్బు ఉన్నప్పటికీ ఓపికగా వ్యవహరించింది" "మనకు ఎవరు కావాలి? వాళ్ల కోసం మనం ప్రయత్నించాలి. ఓవరాల్‌గా టీమ్ నాకు ముఖ్యం. 12 నుంచి 14 మంది ఆటగాళ్లు కావాలి. మన పరిస్థితుల్లో పనికొచ్చేలా తీసుకోవాలి. ఆర్‌టీఎమ్‌లు ఉన్నా, అవసరం లేకపోతే ఉపయోగించకూడదు. అంతిమంగా నాకు కావాల్సిన ఆటగాళ్లను దక్కించుకోవాలి.. అనే తీరులో వేలంలో ఆర్సీబీ పాల్గొంది" "ఇక విరాట్ కోహ్లి కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకుంటాడని భావిస్తున్నాను. వాళ్లు కెప్టెన్ కోసం వేలంలో వెళ్లలేదు కాబట్టి భావిస్తున్నాను. మరొకరిని నియమించాలని భావిస్తే తప్ప కోహ్లినే కెప్టెన్. కోహ్లి కాకుండా మరో ప్లేయర్ ఆర్సీబీ జట్టు పగ్గాలు అందుకుంటాడని భావించట్లేదు" అని రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో పేర్కొన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ధర–రూ.కోట్లలో) విరాట్ కోహ్లి (21), జోస్ హేజిల్‌వుడ్ (12.50), ఫిలిప్ సాల్ట్ (11.50), జితేశ్ శర్మ, రజత్ పటిదార్ (11), భువనేశ్వర్ (10.75), లివింగ్‌స్టన్ (8.75), రసిక్ సలాం (6), కృనాల్ పాండ్య (5.75), యశ్ దయాల్ (5), టిమ్ డేవిడ్ (3), బెతెల్, సుయాశ్ శర్మ(2.60), దేవదత్ పడిక్కల్ (2), నువాన్ (1.60), షెఫర్డ్ (1.50), ఎంగిడి (1), స్వప్నిల్ (0.50), స్వస్తిక్, మనోజ్, అభినందన్, మోహిత్ (0.30).

# గాయపడ్డ ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మెన్ స్టీవ్ స్మిత్



అడిలైడ్‌లో జరగనున్న డే–నైట్ టెస్టుకు ముందు ఆస్ట్రేలియాకు ఓ బ్యాడ్ న్యూస్ వచ్చింది. దీంతో కీలకమైన పింక్ బాల్ టెస్ట్‌లో ఇబ్బంది పడేలా కనిపిస్తోంది. ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మెన్ స్టీవ్ స్మిత్ గాయపడ్డాడు. ప్రాక్టీస్ సమయంలో గాయపడడంతో స్మిత్ మైదానాన్ని విడిచి పెట్టాల్సి వచ్చింది. అడిలైడ్ టెస్టు డిసెంబర్ 6 నుంచి ప్రారంభమవుతుంది. ఇటువంటి పరిస్థితిలో, అంతకు ముందు స్మిత్ గాయపడటం ఆస్ట్రేలియా దృక్కోణం నుంచి శుభవార్త కాదని తెలుస్తోంది. స్టీవ్ స్మిత్ ఆస్ట్రేలియా బ్యాటింగ్‌కు కీలకంగా పేరుగాంచిన సంగతి తెలిసిందే. నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో స్మిత్ వేలికి గాయమైంది. మార్న్ లాబుస్చాగ్నే అతనికి త్రో డౌన్ ఇస్తున్న సమయంలో ఇది జరిగింది. గాయపడిన వెంటనే స్మిత్ ఇబ్బంది పడ్డాడు. ఆ తర్వాత అతనికి నెట్స్‌లో సమయం గడపడం కష్టంగా మారింది. దీంతో వెంటనే మైదానాన్ని విడిచిపెట్టాల్సి వచ్చింది. మీడియా నివేదికల ప్రకారం, నెట్స్ నుంచి నిష్క్రమించిన స్మిత్ గాయాన్ని ఫిజియో పరిశీలించారు. అతని గాయం ఎంత తీవ్రంగా ఉందో ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఆస్ట్రేలియా ప్లేయర్లకు గాయం కావడం ఇదే తొలిసారి కాదు. అంతకుముందు జోష్ హేజిల్‌వుడ్ గాయం కారణంగా కంగారూ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. సైడ్ స్ట్రెయిన్ కారణంగా అడిలైడ్ టెస్టులో ఆస్ట్రేలియా ఈ ఫాస్ట్ బౌలర్ సేవలను పొందడం లేదు. గాయపడక ముందు, స్టీవ్ స్మిత్ పింక్ బాల్‌తో టెస్ట్ మ్యాచ్‌లు ఆడటం గురించి ప్రకటన ఇచ్చాడు. రెడ్ బాల్‌తో పోలిస్తే పింక్ బాల్ ఆడే సమయంలో ఎక్కువ దృష్టి పెట్టాలంటూ చెప్పుకొచ్చాడు. ఈ బంతిని అంచనా వేయడం కష్టం. సీమ్, స్వింగ్ కారణంగా గులాబీ బంతికి వ్యతిరేకంగా బ్యాటింగ్ చేయడం అంత సులభం కాదంటూ తెలిపాడు. డిసెంబర్ 6 నుంచి 10 వరకు అడిలైడ్‌లో భారత్–ఆస్ట్రేలియా జట్ల మధ్య పింక్ బాల్ టెస్టు జరగనుంది. ఇందుకోసం ఇరు జట్లు ప్రాక్టీస్‌లో చెమటోడ్చుతున్నాయి. భారత శిబిరం నుంచి శుభవార్త ఏమిటంటే, గాయాల ఆందోళన లేదు. రోహిత్ శర్మ పునరాగమనంతో జట్టు బలం పెరిగింది. భారత కెప్టెన్ ఏ నంబర్‌లో బ్యాటింగ్ చేస్తాడనేది ఆసక్తికరంగా మారింది.

# పెళ్లి పీటలెక్కనున్న పీవీ సింధు





భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు అతి త్వరలో పెళ్లి పీటలెక్కనున్నారు. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త వెంకట దత్తసాయిని ఆమె వివాహ మాడనున్నారు. రెండు ఒలింపిక్ పతకాల విజేత, ప్రపంచ మాజీ ఛాంపియన్ సింధుపెళ్లి బాజాకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 22న సింధు–దత్తసాయి ఒక్కటికానున్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వైభవంగా వివాహం జరగనుంది. అనంతరం డిసెంబర్ 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ జరగనుంది. ఈ నెల 20 నుంచి సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయి. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వెంకట దత్తసాయి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కాగా, ఇరు కుటుంబాలకు ఎప్పటినుంచో పరిచయం ఉందని పీవీ సింధు తండ్రి పీవీ రమణ తెలిపారు. నెల కిందటే పెళ్లిఖాయం చేసు కున్నామని చెప్పా రు. వచ్చే ఏడాది జనవరి నుంచి సింధు వరుసగా టోర్నీలు ఆడనుంద ని, అందుకే డిసెంబర్‌లో పెళ్లి ముహూర్తం పెట్టుకున్నామని పీవీ రమణ చెప్పారు. పెళ్లి వేడుకను ఉదయ్‌పూర్‌లో, రిసెప్షన్‌ను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా, పీవీ సింధు ఇటీవల రెండేళ్ల తర్వాత అంతర్జాతీయ టైటిల్ గెలుచుకున్న సంగతి తెలిసిందే. 2 సంవత్సరాల 4 నెలల 18 రోజుల తర్వాత టైటిల్ నిరీక్షణకు తెరదించింది. సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ వరల్డ్ టూర్ సూపర్–300 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ టైటిల్ గెలిచింది.

# బుమ్రాకు భయపడ్డ మైకేల్ వాన్!



పెర్త్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో భారత్ విజయం సాధించి, సిరీస్‌లో 1–0 ఆధిక్యం సంపాదించింది. ప్రపంచంలోని అత్యుత్తమ పేసర్లలో ఒకరైన బుమ్రా, తన వేగం, లైన్, లెంగ్త్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ముప్పతిప్పలు పెట్టాడు. ఈ సందర్భంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్, బుమ్రాను ఎదుర్కోవడానికి ఒక సరళమైన మార్పు అవసరం అని పేర్కొంటూ, ఆస్ట్రేలియా తప్పిదాల నుంచి ఇంగ్లండ్ నేర్చుకోవాలని సూచించారు. 2025లో ఇంగ్లండ్ భారత్‌లో సుదీర్ఘ పర్యటన చేపట్టనుంది, ఇందులో 5 టెస్టులు, 5 టీ20లు, 3 వన్డేలు ఉంటాయి. ఈ సిరీస్‌లో బుమ్రా కీలక పాత్ర పోషిస్తాడని ఊహిస్తూ, వాన్ ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లను సమర్థవంతంగా వినియోగించాలని పిలుపునిచ్చాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో కుడిచేతి వాటం బ్యాటర్లపై బుమ్రా చూపిన ప్రభావాన్ని గుర్తు చేస్తూ, లెఫ్ట్ హ్యాండర్లు ఎక్కువగా ఉండడం అవసరం అని తెలిపారు. వాన్ తన కాలమ్‌లో పేర్కొన్నట్లుగా, బుమ్రా తన వేగంతో కుడిచేతి బ్యాటర్లకు ఎక్కువ ప్రమాదకరంగా మారాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో తమ విజయంలో కీలకపాత్ర పోషించినప్పటికీ, భారత్ పర్యటన సమయంలో అతనికి ముందుభాగంలో మరింత ప్రాధాన్యత కల్పించాలని వాన్ అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు బుమ్రా ప్రభావాన్ని స్పష్టంగా చూపించగా, జట్టు సమతౌల్యాన్ని సాధించడానికి, బుమ్రా దాడిని తిప్పికొట్టడానికి అందరూ అందుబాటులో ఉన్న వ్యూహాలను పరిశీలిస్తున్నారు.

# ఫాస్టెస్ట్ సెంచరీలతో రెచ్చిపోతోన్న ఉర్విల్ పటేల్

భారత్ తరపున టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఉర్విల్ పటేల్.. ఈ ఫీట్ చేసిన 6 రోజుల తర్వాత మరోసారి అద్భుతం సృష్టించాడు. తాజాగా 36 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఐపీఎల్ 2025లో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన తర్వాత అతని బ్యాట్ నుంచి ఇది రెండవ తుఫాను సెంచరీగా నిలిచింది. ఇటీవల నవంబర్ 27న త్రిపురపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. దీంతో రిషబ్ పంత్‌ను ఓడించి టీ20లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన భారత బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇప్పుడు ఉత్తరాఖండ్‌తో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ 41 బంతుల్లో 115 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని అద్భుత ఇన్నింగ్స్‌తో గుజరాత్ 41 బంతుల్లో 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఉర్విల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో గుజరాత్ తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును తానే బద్దలు కొట్టాడు. ఉర్విల్ రూ. 30 లక్షల బేస్ ధరతో ఐపీఎల్ వేలంలోకి ప్రవేశించాడు. కానీ, ఏ ఫ్రాంచైజీ అతనిపై ఆసక్తి చూపలేదు. దీంతో అతను అమ్ముడుపోలేదు. కానీ, ఇప్పుడు ఫ్రాంచైజీలు అతని తుఫాన్ ఇన్నింగ్స్‌తో చింతిస్తున్నాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. గుజరాత్ తరపున ఆదిత్య తారే అత్యధికంగా 26 బంతుల్లో 54 పరుగులు చేశాడు. అతనికి తోడు రవికుమార్ సమర్థ్ 54 పరుగులు చేశాడు. గుజరాత్‌లో విశాల్ జైస్వాల్ 27 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. 108 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన గుజరాత్ 13.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ పటేల్ 41 బంతుల్లో 115 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. అతను తన తుఫాను ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టాడు. అతడితో పాటు కెప్టెన్ అక్షర్ పటేల్ 18 బంతుల్లో 28 నాటౌట్‌గా నిలిచాడు.



### త్రిధా చౌధరీ.. స్టన్నింగ్ లుక్‌తో

# కిర్రాక్ పోజ్!

త్రిధా చౌధరీ.. ఈ బ్యూటీ ఎవరా అని ఆలోచిస్తున్నారా యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ సూర్య వర్సెస్ సూర్య మూవీతో టాలీవుడ్ సినీ ప్రియులకు పరిచయమయ్యారు ఈ బెంగాలీ ముద్దుగుమ్మ. ఆ సినిమా మోస్తరు విజయం సాధించినప్పటికీ తన అందం, అభినయంతో అందరినీ అలరించింది. ఆ తర్వాత మరో రెండు తెలుగు సినిమాల్లో నటించినా సరైన హిట్ కొట్టలేకపోయింది. పదేళ్ల క్రితం బెంగాలీ మూవీతో తన యాక్టింగ్ కెరీర్ స్టార్ట్ చేసిన త్రిధా.. అక్కడి చిత్రాల్లో అడపాదడపా కనిపిస్తున్నారు. సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత తెలుగు ఆడియన్స్ కు పలకరించిన అమ్మడు.. ఆ తర్వాత చిన్న గ్యాప్ లో సందీప్ కిషన్ గా మంజుల తెరకెక్కించిన మనసుకు నచ్చింది చిత్రంలో యాక్ట్ చేశారు. కానీ సక్సెస్ ను అందుకోలేకపోయారు.

ఆ తర్వాత 7, అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి చిత్రాల్లో అవకాశాలు దక్కించుకున్నారు. రెండు సినిమాల్లోనూ తన యాక్టింగ్‌తో మెప్పించినా.. కావాల్సిన హిట్స్ ను సొంతం చేసుకోలేకపోయింది. గత నాలుగేళ్లుగా ఒక్క తెలుగు సినిమాలో కూడా నటించలేదు. కానీ సోషల్ మీడియా ద్వారా టాలీవుడ్ ఫ్యాన్స్‌ను ఎప్పటికప్పుడు పలకరిస్తుంటారు త్రిధా. సోషల్ మీడియాలో తరచూ యాక్టివ్ గా ఉంటూ కొత్త కొత్త పిక్స్ పోస్ట్ చేస్తోంది. వేరే లెవెల్ లో అందాలు ఆరబోసి మైమరపిస్తుంటారు. వెకేషన్స్‌కు వెళ్తూ అక్కడి పిక్చర్స్ ను పంచుకుంటూ ఉంటోంది. బికినీల్లో స్కిన్ షోతో ఫిదా చేస్తోంది. నెట్టింట ఎప్పటికప్పుడు సెగలు రేపుతుంటారు త్రిధా చౌధరీ. తాజాగా కొత్త పిక్ ను పోస్ట్ చేశారు త్రిధా. అందులో బ్లాక్ కలర్ ప్యాంట్, ఎల్లో కలర్ ఇన్నర్ వేసుకుని సెల్ఫీ తీసుకుని దర్శనమిచ్చింది. తన స్టన్నింగ్ అందాలతో మైండ్ బ్లాక్ చేసేసింది. సొగసుతో ఫిదా చేసిన త్రిధా.. తన నవ్వుతో ఆకట్టుకుంది. ప్రస్తుతం త్రిధా కొత్త పిక్ తెగ చక్కర్లు కొడుతోంది.


స్టన్నింగ్ బాడీ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. గ్లామరస్ క్వీన్ అంటూ కొనియాడుతున్నారు. సూపర్ ఫోటో అని చెబుతూ.. తెగ అట్రాక్ట్ అవుతున్నామని ంటున్నారు. క్యాప్షన్ కూడా క్రేజీగా ఉందని చెబుతున్నారు.




### జ్యోతి పూర్వాజ్

# న్యూ కిల్లర్ లుక్

జ్యోతి పూర్వాజ్ తన తాజా ఫోటోలతో అభిమానులను మరోసారి ఆకట్టుకున్నారు. ఆమె పోస్ట్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. నలుపు రంగు సన్నని డ్రెస్‌లో, గ్లామర్ షో చేస్తున్న ఆమె తన అందంతో చూసే వారిని కట్టిపడేస్తున్నారు. ఫోటోలలో ఆమె చూపుల్లో తేలిపోతున్న ధైర్యం, ఆత్మవిశ్వాసం నెటిజన్లను ఆకర్షిస్తోంది. అలాగే కిల్లర్ అంటూ క్యాప్షన్ కూడా ఇచ్చింది. జ్యోతి పూర్వాజ్ కెరీర్ విషయానికి వస్తే, తెలుగు టీవీ ప్రేక్షకులకు ఆమె పెద్దగా పరిచయం అక్కర్లేదు. గుప్పెడంత మనసు వంటి సీరియల్స్ ద్వారా ప్రేక్షకులను మెప్పించారు. ఆ తర్వాత వెబ్ సిరీస్‌లు, సినిమాలతో బిజీ అయ్యా రు. ఇటీవల ఆమె తన భర్త పూర్వాజ్ దర్శకత్వంలో మరో సినిమాలో నటిస్తున్నారు. ఈ చిత్రంతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పుడున్న సోషల్ మీడియాలో తన అందంతో, ఫోటోలతో సందడి చేస్తూ అభిమానుల మధ్య యాక్టివ్‌గా ఉండడం ఆమె ప్రత్యేకత. ఇటీవల గోల్డెన్ టచ్‌తో, మోడ్రన్ లుక్‌లో ఫోటోలు షేర్ చేయగా అందరికీ బాగా నచ్చాయి. ఈ ఫోటోలు చూసిన అభిమానులు ఆమె అందానికి కామెంట్స్ చేయకుండా ఉండలేకపోతున్నారు. జ్యోతి పూర్వాజ్ తన కెరీర్‌లో కొత్త మలుపు తీసుకుంటున్నారు. వెబ్ సిరీస్‌లు, చిన్న చిత్రాలతో పాటు, తన భర్త డైరెక్ట్ చేసిన సినిమాలో నటించడం విశేషం. ఆమె గ్లామర్ షో మాత్రమే కాకుండా తన యాక్టింగ్ స్కిల్స్‌తోనూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మరి రాబోయే ప్రాజెక్ట్స్‌తో ఆమె కెరీర్ ఏ స్థాయికి వెళ్తుందో చూడాలి. ఇక సోషల్ మీడియాలో అమ్మడు గ్లామర్ తోనే తన ఫ్యాన్ ఫాలోయింగ్‌ను పెంచుకుంటోంది.



# వీరమల్లులో పవన్ బిజీబిజీ







టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ అభిమానులకు ఇచ్చిన మాట ప్రకారం ఓ వైపు ఏపీ డిప్యూటీ సీఎంగా విధులు నిర్వర్తిస్తూనే.. మరోవైపు సినిమాల షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి జ్యోతి కృష్ణ డైరెక్షన్‌లో వస్తున్న పీరియాడిక్ డ్రామా హరి హర వీరమల్లు. రాజకీయపరమైన బిజీ షెడ్యూల్ మధ్య లాంగ్ టైం పెండింగ్ వర్క్ కోసం కొన్ని గంటలు.. అంటూ సోషల్ మీడియా ద్వారా ఫొటోషూట్‌లో పాల్గొన్న విషయాన్ని షేర్ చేశాడు పవన్ కల్యాణ్. ఇప్పటిదాకా చేసిన వాటి కంటే ఈ ఫొటోషూట్ చాలా ప్రత్యేకం. ఎందుకంటే తాజా షూట్ కోసం భారతీయ తొలి ఫొటోమెట్రిక్ 3డీ స్కానింగ్ టెక్నాలజీ వినియోగించారు. షూట్‌కు ముందు ఓ సెల్ఫీ కూడా దిగాడు పవన్‌కల్యాణ్. రౌండప్ చేసిన లైట్లు, కెమెరాల మధ్య మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ త్వరలోనే కొత్త షెడ్యూల్‌లో పాల్గొనబోతున్నాడు. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.

# శివాజీగా కాంతార హీరో రిషబ్‌శెట్టి

కాంతార సినిమాతో కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు హీరో రిషబ్ శెట్టి . ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో జై హనుమాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో క్రేజీ బయోపిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. రిషబ్ శెట్టి నటిస్తోన్న బయోపిక్ శివాజీ మహారాజ్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఖడ్గం చేత బట్టిన శివాజీ మహారాజ్‌గా వీరత్వం ఉట్టిపడే లుక్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు రిషబ్ శెట్టి. లెజెండరీ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ నేపథ్యంలో హిస్టారికల్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీని సందీప్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2027 జనవరి 1న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇది సినిమా కంటే ఎక్కువగా ఉండబోతుంది. అపారమైన అసమానతలను అధిగమించి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి శాశ్వతమైన వారసత్వాన్ని సృష్టించిన యోధుడికి నివాళిగా వస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.




# ప్రాజెక్ట్ జైలర్ 2.....వర్క్‌మోడ్‌లో ఇళయరాజా

తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్‌తో చేయబోతున్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2. ఇప్పటికే కూలీ షూటింగ్‌లో బిజీగా ఉన్న తలైవా ఇక జైలర్ 2 చిత్రీకరణలో కూడా పాల్గొనబోతున్నా డు. తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమో రాబోతుందని తెలి సిందే. ఈ నేపథ్యంలో రజినీకాంత్ ఇళయ రాజాతో కలి సి దిగిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోం ది. తలైవా ప్రోమో షూట్ కోసం ఈవీపీ ఫిలిం సిటీకి వెళ్తుండగా ఈ ఫొటో దిగారు. బర్త్‌డేన కూలీ న్యూలుక్ పోస్ట ర్ కూడా విడుదల చేసేందు కు రెడీ అవు తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని నెల్సన్ దిలీప్ కుమా ర్ ఇప్ప టికే క్లారిటీ ఇచ్చాడు. జైలర్ ఫస్ట్‌పార్టులో



రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్‌రవి , మోహ న్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించగా.. సీక్వెల్‌లోని పాత్రల పై క్లారిటీ రావాల్సి ఉంది. రజినీకాంత్ లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్‌లో చేస్తున్న కూలీ 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది.